www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 31 మే 2025

5

కాకినాడ

1 నుంచి కాల్వలకు సాగునీరు విడుదల

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ జిల్లాలో ఖరీఫ్ 2025 పంటకు విత్తనాలు వేసుకొనేందుకు గోదావరి ఈస్ట్రన్ డెల్టాకు కాకినాడ కెనాల్, సామర్లకోట కెనాల్, బ్యాంక్ కెనాల్‌కు జూన్ 1వ తేదీ నుంచి రోజుకు 500 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తారని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈస్ట్రన్ డెల్టాలో రైతులు త్వరిత గతిన విత్తనాలు వేసుకునేందుకు జూన్ 1 తేదీ నుండి నీటిని విడుదల చేస్తారని కలెక్టర్ తెలిపారు. పురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి జూలై మొదటి వారంలోనూ, ఏలేరు రిజర్వాయర్ నుంచి జూలై మొదటి వారంలోనూ, పంపా రిజర్వాయర్ నుంచి ఆగస్టు మొదటి వారంలోనూ నీటిని విడుదల చేస్తారని కలెక్టర్ తెలిపారు.

కాకినాడ బీచ్‌లో భద్రత ఎంత.?

- భయాందోళనలో పర్యాటకులు
- యథేచ్ఛగా అసాంఘిక కార్యకలాపాలు
- డ్రోన్స్ ద్వారా పోలీసులు నిఘా

ప్రజాశక్తి – కాకినాడ ప్రతినిధి

కాకినాడ తీర ప్రాంతంలో ఇటీవల జరిగిన ఒక చోరీలో రూ.3 లక్షల విలువైన బంగారు నగలు అపహరణకు గురయ్యాయి. కాకినాడ బీచ్‌కు సరదాగా గడుపుదామని హైదరాబాద్ నుంచి ఒక కుటుంబం రాగా సముద్రంలో స్నానానికి దిగేప్పుడు ఇబ్బంది అవుతుందని ఆభరణాలు తీసి కారులోనే ఉంచారు. కాసేపటికి తిరిగొచ్చి చూడగా అవి కనిపించలేదు. ఈ సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నామని తిమ్మాపురం ఎస్ఐ మూర్తి తెలిపారు. ఇలా పలు సందర్భాల్లో చోరీలు జరుగుతున్నాయి. కొన్ని వెలుగులోకి వస్తుండగా మరికొన్ని తెలియడం లేదు.

కాకినాడ తీర ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిపోయిందని గత కొన్నేళ్లుగా విమర్శలు పర్యాటకుల నుంచి గట్టిగానే వినిపిస్తున్నాయి. ఉప్పాడ, ఆటవిడుపు కోసం వస్తున్న తమకు వేధింపులు అధికమవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాసింత సేద తీరేందుకు సముద్ర తీరానికి రావాలంటేనే జనం భయాందోళనకు గురవుతున్నారు. మరోవైపు రాత్రిళ్లు అసాంఘిక కార్యకలాపాలు కూడా ఎక్కువయ్యాయని ఆరోపణలు ఉన్నాయి.

80 కిలోమీటర్లు తీర ప్రాంతం

జిల్లాలో తొండంగి, యు.కొత్తపల్లి, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్, తాళ్లరేవు తదితర మండలాల్లో 80 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం విస్తరించి ఉంది. ఆయా మండలాల్లో ఉన్న అన్ని బీచ్‌లకు రోజూ వేలాది మంది పర్యాటకులు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రధానంగా వేసవి కావడంతో కాకినాడ ఎన్టీఆర్ బీచ్, ఉప్పాడ ప్రాంతాలకు పర్యాటకుల తాకిడి ఎక్కువైంది. వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉండడంతో అత్యధిక సంఖ్యలో ప్రజలు బీచ్‌లో గడుపుతున్నారు. మిట్ట మధ్యాహ్నం నుంచి మొదలుకుని సాయంత్రం

కాకినాడ బీచ్‌లో పోలీసుల డ్రోన్ నిఘా

వరకూ అక్కడే ఆట విడుపు సాగిస్తున్నారు. ఇక ఆదివారాలు, ఇతర సెలవు రోజుల్లో ఇనుకేస్తే రాలనంత మంది పర్యాటకులు బీచ్ అందాలను తిలకిస్తున్నారు. సముద్రపు స్నానాలు చేస్తూ ఎండలకు సేద తీరుతున్నారు. పర్యాటకుల తాకిడిని దృష్టిలో పెట్టుకుని దొంగలు పని కానిచ్చేస్తున్నారు. ఇద్దరు భార్యాభర్తలు కాకినాడ నుంచి ఉప్పాడకు బీచ్ రోడ్డులో బైకుపై వెళుతుండగా గుర్తు తెలియని వ్యక్తులు వారిని మధ్యలో ఆపి కొంత నగదు దోచుకుని పరారయ్యారు. ఈ ఘటన రెండేళ్ల క్రితం జరిగి విషయం తెలుసుకున్న ప్రయాణికులు రాత్రిళ్లు బీచ్ రోడ్డు గుండా ప్రయాణించాలంటే బెంబేలెత్తిపోతున్న పరిస్థితి ఏర్పడింది. రాత్రి 8 గంటలు దాటిన తర్వాత ప్రాణాలను అర చేతిలో పెట్టుకుని వెళ్ళాల్సి వస్తుంది.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా...

తీర ప్రాంతాల్లో అధికారుల పర్యవేక్షణ, పోలీసుల గస్తీ పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఆకతాయిలు చేష్టలకు అడ్డు లేకుండా పోతోందని పలువురు పర్యాటకులు వాపోతున్నారు. ఉప్పాడ - కాకినాడ తీరం నిత్యం పర్యాటకులతో రద్దీగా ఉంటుంది. ఎన్‌టిఆర్ బీచ్, లైట్ హౌస్ సమీపంలో పర్యాటకులతో సాగర తీరం కిక్కిరిసిపోతోంది. కుటుంబ సభ్యులు, కొత్తగా వివాహమైన వారు, ఉప్పాడ, కాకినాడ సాగర సోయగాలు వీక్షించేందుకు అధిక సంఖ్యలో వస్తుంటారు. సాయంత్రం వేళల్లో అయితే పర్యాటకుల సంఖ్య పెరుగుతోంది. చీకటి పడే సమయానికి ఆకతాయిలు మద్యం తాగి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. కొందరు మద్యం, గంజాయి సేవించి దారి దోపిడీలకు పాల్పడుతున్నారు. సెల్ఫీ సరదాలతో కొందరు యువకులు సముద్రం లోతుకే వెళ్లి ఫోటోలు దిగేందుకు ప్రయత్నిస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రాణాలను కోల్పోతున్నారు. మోటారు సైకిళ్ల దొంగతనాలు కూడా ఎక్కువగానే జరుగుతున్నాయి. నిత్యం పర్యాటకులతో రద్దీగా ఉండే సాగర తీరంలో భద్రత కల్పించాల్సిన అధికారులు తూతుమంత్రంగా మాత్రమే చర్యలు తీసుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఆపరేషన్ ముస్కాన్ అంటూ ఒకటి, రెండు రోజులు మాత్రం తీరంలో గస్తీ కాసి అపరిచితులు ఎవరైనా గుర్తిస్తే దగ్గరలో వున్న పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలని చెబుతున్నారు. మందు బాబులు నిత్యం బీచ్‌లలో మద్యం సేవించడం పరిపాటిగా మారిపోయింది. మరోవైపు వ్యభిచారం చేసే వారు సైతం బీచ్‌లను అడ్డాగా మార్చుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అడపా, దడపా పోలీసు అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. కానీ నిరంతర పర్యవేక్షణ మాత్రం ఉండడం లేదని పర్యాటకులు ఆరోపిస్తున్నారు.

డ్రోన్స్ ద్వారా నిఘా

వేసవిలో బీచ్ ప్రాంతాల్లో సందర్శకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భద్రతా పరంగా, ముందస్తుగా అవాంఛనీయ సంఘటనలను గుర్తించడానికి తీర ప్రాంతం వెంబడి పటిష్టమైన రక్షణ కల్పిస్తున్నామని కాకినాడ జిల్లా ఎస్‌పి బిందు మాధవ్ చెబుతున్నారు. కాకినాడ పోర్ట్ ప్రాంతం, ఎన్‌టిఆర్ బీచ్, లైట్ హౌస్, తూర్పు తీర ప్రాంతం, తిమ్మాపురం, యు.కొత్తపల్లి తదితర ప్రాంతాల్లో డ్రోన్స్‌తో పోలీసులు నిఘా ఏర్పాటు చేస్తున్నారు. సందర్శకులను పోలీసులు హెచ్చరికలను గుర్తించి వాటిని పాటించాలని, తీర ప్రాంతంలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త, అనుమానాస్పద వ్యక్తుల పట్ల సమాచారాన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెంటనే తెలియపరచాలని కోరుతున్నారు. ప్రతి రోజూ కాకినాడ బీచ్, పరిసర ప్రాంతాల్లో డ్రోన్స్ ద్వారా గస్తీ నిర్వహణ చేపట్టినట్టు తెలిపారు.

మత సామరస్యానికి సిపిఎం యాత్ర

ప్రజాశక్తి - సామర్లకోట, పెద్దాపురం

మత సామరస్యం, దేశ సమగ్రత పరిరక్షణకై సమైక్యతా యాత్ర నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు అన్నారు. శుక్రవారం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరణం ప్రసాదరావు మాట్లాడుతూ మన దేశ సామరస్యానికి ఆటంకం కలిగించేందుకు కొంతమంది నాయకులు చూస్తున్నారని అన్నారు. ఇటీవల జరిగిన ఉగ్ర దాడిలో అనేకమంది హిందువులు చనిపోయారని కాకపోతే అదే ఉగ్ర దాడి నుంచి మరికొందరిని కాపాడిన వారు ముస్లిములేనని తెలిపారు. ఉగ్రదాడిని చూపుతూ హిందూ ముస్లిముల మధ్య చిచ్చు పెట్టేందుకు రాజకీయాలు చేస్తున్నారని ఇటువంటి చర్యలు మన భారతదేశ సామరస్యానికి నష్టం చేకూరుతుందని అన్నారు. ఉగ్ర దాడిని ప్రతి ఒక్కరూ ఖండిస్తారని ఇటువంటి ఘటనను అడ్డుపెట్టుకొని రాజకీయ లబ్ధి కోసం ఇతర మతాల మధ్య చిచ్చు పెట్టవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాలం శ్రీనివాస్, పి వీరబాబు, బాలం హరిబాబు, తుంపాల శ్రీనివాస్, కరణం ఏడుకొండలు, కరుణ గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోటలో గాంధీకి నివాళులు అర్పిస్తున్న ప్రసాదరావు

పెద్దాపురం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సమైక్యత ర్యాలీ నిర్వహించారు. సినిమా సెంటర్లోని బొమ్మన బసవరాజు విగ్రహం సెంటర్ నుండి ఈ ర్యాలీ ప్రారంభమైంది. ర్యాలీ ప్రారంభానికి ముందు బొమ్మన బసవరాజు విగ్రహానికి సిపిఎం జిల్లా నాయకుడు నీలపాల సూరిబాబు, చల్లా విశ్వనాథం పూలమాలవేసి నివాళ లర్పించారు. అనంతరం ప్రారంభమైన ఈ ర్యాలీ వెంకటేశ్వర స్వామి గుడి సెంటర్, మెయిన్ రోడ్, డైలీ మార్కెట్ సెంటర్ మీదుగా ఆంజనేయస్వామి గుడి సెంటర్లోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు కొనసాగింది. మహాత్మా గాంధీ విగ్రహానికి గడిగట్ల సత్తిబాబు, చింతల సత్యనారాయణలు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నీలపాల సూరిబాబు, సిపిఎం మండల కార్యదర్శి దారపురెడ్డి క్రాంతి కుమార్ మాట్లాడారు. సిరపరపు శ్రీనివాస్, కేదారి నాగు, డి.సత్యనారాయణ, డి.కృష్ణ, యాసలపు రమేష్, పెంటయ్య, వడ్డి సత్యనారాయణ, నరసింహమూర్తి, అప్పన్న, అరుణ్, చింతల సత్యనారాయణ, తాడిశెట్టి గంగ, ప్రవీణ్, అమత, నమ్రత పాల్గొన్నారు.

పెద్దాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

జీవ వైవిధ్య పరిరక్షణతో మానవ మనుగడ

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రకతిలోని సమస్త జీవరాసులు పరస్పరాధారంగా జీవించే జీవ వైవిధ్య పరిరక్షణ ద్వారానే మానవ మునుగడ సాధ్యమని ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారుడు దారపురెడ్డి కృష్ణ అన్నారు. స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో శుక్రవారం ఆయన పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పరిశుభ్రత వంటి అంశాలపై పాటలు పాడి అవగాహన కల్పించారు. అనంతరం ఆయన ఆ పాటలను విద్యార్థులతో పాడించారు. పిసిసి గౌరవాధ్యక్షులు బుద్ధా శ్రీనివాస్ శాస్త్రీయ ఆలోచన విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉదయం కరాటేలో తెప్పల యోగేష్, వ్యాయామంలో లోకేష్ శిక్షణ ఇచ్చారు. అంజలి, అనూష, జశ్విత కోలాటంలో శిక్షణ ఇచ్చారు. నీలపాల కృష్ణ కర్ర సాములో, సందీప్, అమత, నందిత, విజయ నృత్యాలలో శిక్షణ ఇచ్చారు.

శిక్షణ పొందుతున్న చిన్నారులు

జులై 15, 16న సిపిఐ మహాసభలు

ప్రజాశక్తి - సామర్లకోట

సిపిఐ ద్వితీయ జిల్లా మహాసభలు జులై 15, 16 తేదీలలో సామర్లకోటలో నిర్వహిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు వెల్లడించారు. శుక్రవారం స్థానిక విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్లో జిల్లా మహాసభలు విజయవంతానికి పి.సత్యనారాయణ అధ్యక్షతన విస్తత సమావేశం నిర్వహించారు. తొలుత ఇటీవల మరణించిన మృతవీరులకు సంతాపం తెలిపారు. అనంతరం తాటిపాక మధు మాట్లాడారు. జూన్‌లో కాకినాడ జిల్లాలో పట్టణ, మండల మహాసభలు పూర్తిచేసుకుని జూలై 15, 16కు జిల్లా మహాసభలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేశవరపు అప్పలరాజు, ఎ.భవాని, రామకృష్ణ, కిషోర్, మండల రమణ, అర్జున్ రావు, శివాజీ, పి.రాజేశ్వరరావు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో 1,382 స్థలాలు ఖాళీ

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని జగనన్న ఇళ్ల స్థలాల లబ్ధిదారులలో ఇప్పటివరకు 1,382 మంది ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించలేదని గృహ నిర్మాణ సంస్థ డిఇ సువర్ణ రాజు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పెద్దాపురం మండలం, పట్టణానికి సంబంధించి జగనన్న కాలనీలలో 4,302 మందికి పట్టాలు ఇచ్చారన్నారు. వీరిలో 2148 మంది గృహాలు నిర్మించుకున్నారన్నారు. మిగిలిన స్థలాలలో ఇంటి నిర్మాణాలు ప్రారంభించలేదన్నారు. మండలంలోని గ్రామాలకు సంబంధించి 1,828 పట్టాలు ఇవ్వగా వీరిలో 1,100 మంది ఇళ్లు నిర్మించుకున్నారన్నారు. 528 మంది ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించ లేదన్నారు. నిర్మాణంలోని ఇళ్లు వేగవంతంగా పూర్తి చేసేందుకు, ఇప్పటికీ నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించేలా లబ్ధిదారులతో చర్చిస్తూ అవగాహన కల్పిస్తున్నామన్నారు.

విగ్రహాల ధ్వంసం తగదు

ప్రజాశక్తి - జగ్గంపేట

ఎవరి విగ్రహమైనా ధ్వంసం చేయడం తగదని బహుజన్ సమాజ్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తుక నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన జగ్గంపేటలో మీడియాతో మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకూ మంచి చేసిన నాయకుడు వంగవీటి రంగా అన్నారు. అటువంటి నేత విగ్రహాన్ని కొత్తపల్లిలో ధ్వంసం చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. విగ్రహాలను ధ్వంసం చేయడం అనేది హేయమైన చర్య అన్నారు.

కార్టూ'నిజం'



మురళి కుటుంబాన్ని పరామర్శిస్తు ముద్రగడ గిరిబాబు

జర్నలిస్ట్ మురళికి గిరిబాబు పరామర్శ

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

సీనియర్ జర్నలిస్ట్ రెడ్నం మురళి తండ్రి గోవిందరావు ఇటీవల మరణించడంతో ఆ కుటుంబాన్ని శుక్రవారం వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పరామర్శించారు. గోవిందరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మురళి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామిశెట్టి నాని, గుడాల వెంకటరత్నం, శేరు కష్ణ, సలాది కృష్ణ పాల్గొన్నారు.

ఉపాధి బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి-పిఠాపురం

ఉపాధి హామీ పథకం బకాయి వేతనాలు తక్షణమే విడుదల చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కూరాకుల సింహాచలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫక్రుద్దీన్‌పాలెంలో ఉపాధి కార్మికులను శుక్రవారం కలిసి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి కోపం వచ్చినప్పుడల్లా ఉపాధి పథకాన్ని ఎత్తి వేస్తామని అంటున్నారని, గ్రామాల్లో ఉన్న పెత్తందారులు కూడా అదేమాట అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితిలో ఈ పథకం రద్దు అవ్వకుండా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ పథకాన్ని కాపాడుకుంటేనే కార్మికులకు ఎంతో కొంత మేలు జరుగుతుందన్నారు. 10 వారాలుగా ఉపాధి పనులు చేస్తున్నా ఒక్కరోజు వేతనం కూడా ప్రభుత్వం చెల్లించలేదని దీంతో ఉపాధి కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ఉపాధి బకాయిలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న కొండబాబు

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక కాకినాడ రోడ్డులో బాలాజీ జ్యువెలర్స్ వద్ద వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ మజ్జిగ పంపిణీకి ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మానేపల్లి బంగార్రాజు, పొట్టి వీర్రాజు, మానేపల్లి రామానుజ, మాతం శెట్టి నారాయణ, నిట్టల శ్రీనివాస్ కుమార్, కొత్త నాగ పండు, ఉద్దగిరి కామేష్, కాకి ఆనంద్, కాకి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

సిఐటియు 55 ఆవిర్భావ దినోత్సవాలను జిల్లావ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ జిజిహెచ్ వద్ద సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబీరాణి పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత సిఐటియు ఆఫీసు వద్ద జిల్లా అధ్యక్షుడు దువ్వా శేష బాబ్జి పతాకవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కె.సత్తిరాజు, సిహెచ్ పద్మ, మలకా వెంకటరమణ, పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, దుంపల ప్రసాద్, స్వామి, అప్పలరాజు, వర్మ, శ్రీనివాస్, భారతి, పాప, నాగలక్ష్మి, ఏడుకొండలు, శ్రీను, విజయ్ కుమార్, రమేష్, వాసు, టి.రాణి, టి.రాజా తదితరులు పాల్గొన్నారు.

యు.కొత్తపల్లి వాకతిప్పలో సిపిఎం నాయకులు కెవిపి.సత్యనారాయణ, కె.నాగేశ్వరరావు, గుర్రాల అప్పారెడ్డి సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు, ఎండియు వాహన కార్మికులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

సామర్లకోట ఎపిబిసిఎల్ ఐఎంఎల్ డిపో వద్ద వద్ద సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి విపర్తి కొండలరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అమలకంటి సోమేష్, బుర్రె ఆదినారాయణ, తలారి శ్రీను, బి.సూర్య సత్యనారాయణ, దుర్గాప్రసాద్, వి.గోవిందు, తిరుమలరావు, సామిరెడ్డి సతీష్, బండారు భాస్కరరావు, హమాలీ సభ్యులు పాల్గొన్నారు. మెహర్ కాంప్లెక్స్‌లో సిఐటియు కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు బాలం శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కరణం ప్రసాద్ రావు, తుంపాల శ్రీనివాస్, కరణం గోవిందరాజు, బాలం హరిబాబు, కరణం ఏడుకొండలు, పి.వీరబాబు, సయ్యపు రెడ్డి యువరాజు పాల్గొన్నారు.

సామర్లకోట ఐఎంఎల్ డిపో వద్ద సిఐటియు జెండా ఆవిష్కరణ

యు.కొత్తపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

కాకినాడలో మాట్లాడుతున్న సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబి రాణి

కోటనందూరు బొద్దవరంలో సిఐటియు మండల కార్యదర్శి ఎస్‌కె.పద్మ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూకరత్నం, కుసుమ, నాగలక్ష్మి అమాని, విజయ, ఫాతిమా, దేవి, అప్పలనరస, నాగమణి, బుచ్చి అమ్మ పాల్గొన్నారు

తుని పట్టణంలో సిఐటియు మండల కార్యదర్శి నక్కెళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గొర్ల వెంకటరమణ, వీరబాబు, చెక్క అప్పారావు, నేలపల్లి కిషోర్, శాంతి కుమారి, చిన్నారి పాల్గొన్నారు.

ప్రత్తిపాడు లారీ వర్కర్స్ కార్యాలయం వద్ద సిఐటియు మండల కమిటీ సభ్యులు జి.కామేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. మండల ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సభ్యులు కె.కృష్ణ అనంతలక్ష్మి, రమాదేవి, వెంకటలక్ష్మి, బాబ్జి పాల్గొన్నారు.

24వ రోజుకు ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి- పెద్దాపురం, సామర్లకోట

తమ సమస్యలు పరిష్కారం కోరుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె పెద్దాపురంలో శుక్రవారం 24వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. 24 రోజులుగా ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. వెంటనే తమ సమస్యలను సానుభూతితో పరిశీలించి తమకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం అధ్యక్షులు సుంకర నాగేశ్వరరావు, ప్రసాద్, బాసిన భద్ర రావు, ఆకుల రామకష్ణ, ఒ.సోనియా, ఎస్‌కె.బషీర్, నాలం శివకుమార్, అయ్యప్ప స్వామి, సుంకర సత్తిరాజు, గుడిసి నాగేశ్వరరావు, మలిపెద్ది వీరభద్రరావు, మహాపాతిన అరుణ్ కుమార్, తూతిక సాయి, బొమ్మన రవికుమార్, బొప్పే భద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోట తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె పై వెనక్కి తగ్గేది లేదని సామర్లకోట మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు స్పష్టం చేశారు. తమ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సామర్లకోట మున్సిపల్ కార్యాలయం వద్ద ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 24 వ రోజుకు చేరింది. సామర్లకోట మున్సిపల్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న సమ్మె శిబిరంలో కార్మికులు, నాయకులు మాట్లాడుతూ, సాంకేతిక నిపుణత కలిగిన కార్మికులకు రూ.29,200, నాన్-టెక్నికల్ కార్మికులకు రూ.24,500 వేతనాలు ఇవ్వాలని, 15 ఏళ్లకుపైగా సేవ చేసిన వారిని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, సీనియారిటీ ప్రకారం వేతనాలు చెల్లించాలని నినాదాలు చేశారు. సంక్షేమ పథకాలు, హెచ్‌ఆర్ పాలసీ అమలుపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమ్మెలో యూనియన్ అధ్యక్షులు కొండవీటి రామరాజు, ఉపాధ్యక్షులు కృష్ణ, నాయకులు మేడిపోయిన రమణ, రత్నరాజు, రమేష్, కురుకూరి మురళీకష్ణ, చిక్కాల నాగార్జున, ఉండవల్లి రామరాజు, సత్యనారాయణ, భూదేవి, వెంకటేశ్వరరావు, స్వామి, చంద్రు రాజేష్, వారా సన్నీ బాబు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోటలో సమ్మె శిబిరం వద్ద మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల నిరసన

పెద్దాపురంలో సమ్మె శిబిరంలో ఇంజనీరింగ్ కార్మికులు

చెరువులను పరిశీలిస్తున్న సిపిఎం నాయకుడు రాజశేఖర్

ఆక్వా అక్రమ చెరువులను తొలగించాలి

ప్రజాశక్తి -కరప

అక్రమంగా సాగు చేస్తున్న ఆక్వా చెరువులను తొలగించాలని సిపిఎం జిల్లా నాయకులు ఎం.రాజశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన సిరిపురంలో అక్రమంగా సాగు చేస్తున్న చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరప మండలంలోని సిరిపురం గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 88.39 ఎకరాలు భూమిలో అనధికారికంగా ఆక్వా సాగు చేస్తున్నట్టు జిల్లా మత్స్య శాఖ అధికారి, విద్యుత్ శాఖ అధికారికి విద్యుత్ కనెక్షన్ తొలగించాలని లేఖ రాశారని తెలిపారు. ఆక్వా సాగుదారుడు 28 మంది రైతుల వద్ద నుండి లీజుకి భూమి తీసుకుని అక్రమంగా ఆక్వా సాగు చేస్తున్నట్టు తెలిపారు. గతంలో సిపిఎం నాయకత్వాన గ్రామస్తులు, రైతులు అక్రమ ఆక్వా సాగుకి వ్యతిరేకంగా పోరాడామని, ఆ సందర్భంగా పోలీసు కేసులు పెట్టి కోర్టుకు తిప్పారని అయినా తాము వెనకడుగు వేయలేదని రాజశేఖర్ తెలిపారు. అధికారులు ఇప్పటికే కొన్ని చెరువులు నిలుపుదల చేసారని, మిగిలిన చెరువులు కూడా తొలగించాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు

ప్రజాశక్తి - జగ్గంపేట

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చగా జరిమానాలు విధించినట్టు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా సర్కిల్ పరిధిలోని వివిధ ప్రదేశాల్లో శుక్రవారం వాహనాలను తనిఖీ చేశామన్నారు. తాగి వాహనాలు నడుపుతున్న 12 మందిని పట్టుకుని కోర్టులో ప్రవేశ పెట్టగా వారిలో నలుగురికి ఒక్కొక్కరికీ రూ.పది వేల చొప్పున జరిమానా విధించారని, 8 మందికి 3 రోజులు జైలు శిక్ష విధించారని తెలిపారు. పబ్లిక్ ప్లేసెస్‌లో తాగుతున్న నలుగురినికోర్టులో హాజరు పరచగా ఒక్కొక్కరికీ రూ.500 చొప్పున ఫైన్ విధించారన్నారు.

తాగి వీరంగం సృష్టించిన వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక పోలీసు స్టేషన్ వద్ద గురువారం రాత్రి తాగి వీరంగంచ సృష్టించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ శుక్రవారం వెల్లడించారు. కర్నూలు జిల్లా నంద్యాల టౌన్‌కు చెందిన ఎస్‌కె ఇస్మాయిల్ బాగా తాగి రోడ్డు మీద అడ్డంగా నిలబడి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడన్నారు. దీంతో అతనిపై ఎస్‌ఐ రఘునాథరావు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారని తెలిపారు.

ప్రమాద స్థలాలను గుర్తించాలి

ప్రజాశక్తి-కాజులూరు

మండలంలోని గ్రామాల్లో ఉన్న ప్రమాద స్థలాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని తహశీల్దారు రవీంద్రనాథ్ ఠాగూర్ ఆదేశించారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో తహశీల్దారు రవీంద్రనాథ్ ఠాగూర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల గోదావరిలో పలు ప్రమాదాలు జరగడంతో ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామాల్లో పంట కాలువలు, డ్రైనేజీలు, చెరువులు ప్రమాదకరంగా ఉన్నచోట హెచ్చరికలు తెలిపే విధంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులను, రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. గ్రామస్తులు సహకారంతో గుర్తిస్తే ప్రమాదాలు నివారించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గ్రామ రెవెన్యూ అధికారులు పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

వైసిపి జోనల్ యూత్ వింగ్ అధ్యక్షునిగా దాడిశెట్టి

ప్రజాశక్తి-తుని

వైసిపి జోనల్ యూత్ వింగ్ అధ్యక్షునిగా తుని పట్టణానికి చెందిన దాడిశెట్టి శ్రీనివాస్‌ను నియమించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఈ మేరకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీకి పదేళ్లుగా తాను చేసిన సేవలను గుర్తించి పదవి ఇచ్చినందుకు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి దాడిశెట్టి రాజాకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయం వద్ద అన్నదానంలో పాల్గొన్న గ్రామస్తులు

ఆలయం వద్ద అన్నదానం

ప్రజాశక్తి -తాళ్లరేవు

మండలంలోని కోరంగి పంచాయతీ బొడ్డు చిన వెంకటాయపాలెంలో బాల కనకదుర్గ భవాని ఆలయం వద్ద శుక్రవారం అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానంలో ఆలయ కమిటీ నాయకులు కర్రి నూకరాజు, దోమ రామారావు, కోరంగి మాజీ సర్పంచ్ బర్రె లక్ష్మీనరసిహరాజు, అర్చకులు కొండవీటి శివరామకృష్ణ పాల్గొన్నారు.

పరిశుభ్ర గ్రామాలే లక్ష్యం

ప్రజాశక్తి -కరప

పరిశుభ్ర గ్రామాల లక్ష్యంగా చెత్త సేకరణ చేస్తున్నట్టు ఇఒపిఆర్‌డి సలాది శ్రీనివాసరావు పేర్కొన్నారు. సిరిపురంలో శుక్రవారం తడి పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించి ఇంటింటికీ తిరుగుతూ చెత్త సేకరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.వీరభద్రరావు, దుర్గా భవాని పాల్గొన్నారు.

డ్రెయిన్‌లో మట్టి తొలగింపు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - సామర్లకోట

డ్రెయిన్‌లో తొలగించిన పూడిక

ప్రజాశక్తి పత్రికలో వచ్చిన వార్తకు మున్సిపల్ అధికారులు స్పందించారు. సామర్లకోట గాంధీ నగర్ లోని ఒక డ్రైనేజీలో పూడుకుపోయిన మట్టిని తొలగించి మురుగు జలాలు సవ్యంగా ప్రవహించేలా పారిశుధ్య సిబ్బంది శుక్రవారం చర్యలు చేపట్టారు. మట్టి డ్రైనేజీలో నిండుకుని ఉండగా మురికి నీరు ప్రవహించని పరిస్థితి ఏర్పడి దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయంటూ ప్రజాశక్తిలో శుక్రవారం కథనం వెలువడింది.

మరిడమ్మకు ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం మరిడమ్మకు బంగారు, వెండి పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. అనంతరం ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొన్న వారందరికీ పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. ఎన్‌వి.అవధాని, శంకర్, ఐవి.ప్రసాద్ శర్మ పాల్గొన్నారు.

దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టడం సరికాదు

ప్రజాశక్తి-కాజులూరు

ఉగ్రవాదం వ్యతిరేక పోరు పేరిట దేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టడం, మత విభజన తీసుకువచ్చే కుట్రలు చేయడం తగదని సిపిఎం జిల్లా నాయకుడు ఎం.రాజశేఖర్ అన్నారు. శుక్రవారం మండలంలోని చేదువాడలో మత సామరస్యం, దేశ సమగ్రత కోసం సమైక్యతా యాత్రల్లో భాగంగా సిపిఎం ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ, పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పేలా, ఉగ్రవాదులపై ముకుమ్మడి దాడికి దేశంలోని సిపిఎం సహా అన్ని రాజకీయ పార్టీలూ మద్దతు తెలిపాయని, కానీ యుద్ధం విరమణ కోసం తాను ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు అనడాన్ని ఖండించకపోవడం దేశ సార్వభౌమత్వానికి కేంద్ర ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందన్నారు. కె.భూచక్రం, సిహెచ్.సూర్యనారాయణ, దంగేటి శ్రీను, గంజా అప్పారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - తాళ్లరేవు

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ప్రాజెక్ట్ డైరెక్టర్ నందివర్ధన.

భీమబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో శుక్రవారం గృహహింస, నిర్భయ, బాల్య వివాహ నిరోధక చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసంశెట్టి నందివర్ధన మహిళా చట్టాలు, హక్కులపై గ్రామ సమాఖ్య సభ్యులకు, యూత్ క్లబ్ ప్రతినిధులకు అవగాహన కల్పించారు. మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు చట్టాలను సద్వినియోగం చేసుకుని సమస్యలు పరిష్కరింపబడేలా క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ మహిళా సమస్యల పరిష్కారంలో పురుషుల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీమా భాయి మహిళా మండలి సిబ్బంది, గ్రామ సమాఖ్య సభ్యులు, యూత్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పార్టీ నాయకులతో ముద్రగడ గిరిబాబు

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-కిర్లంపూడి

గిరిజనుల గ్రామాల్లో త్వరలోనే పర్యటిస్తానని గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కిర్లంపూడిలో మాజీ మంత్రి వైసిపి పిఎసి సభ్యులు ముద్రగడ పద్మనాభం నివాసంలో రౌతులపూడి మండలం దిగువశివాడ సర్పంచ్ కొరుప్రోలు దేవుడు, ప్రత్తిపాడు మండలం బవురువాక, దోపర్తి గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు ముద్రగడ గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. గిరిబాబు మాట్లాడుతూ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి గిరిజన వాసులకు జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో గిరిజనులకు అందాల్సిన సంక్షేమ పథకాలు కుడా కూటమి ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. గిరిజన ప్రాంత వాసులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి నాని, గుర్రా కృష్ణ, శేశెట్టి కోదండ, కంచుకోట లక్ష్మి పాల్గొన్నారు.

యానాం వార్తలు

కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘనంగా మాజీ సిఎం నారాయణస్వామి పుట్టినరోజు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి 78వ పుట్టినరోజు వేడుకలు స్థానిక యానాం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధాని దినేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటంశెట్టి రామ్మూర్తి, చెక్కల అరుణ్ కుమార్ తదితరులు పాల్గొని భారీ కేకును కట్ చేసి స్వీట్లు పంచారు. గత కొన్ని రోజులుగా చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు దాహార్తిని తీరుస్తున్నామన్నారు. మాజీ ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా ద్రాక్ష రసాన్ని పంపిణీ చేసినట్లు తెలిపారు. బలగం గణేష్, వైదాడి శ్రీనివాస్, తిరుమని అశోక్, నాగిడి విజయ్ వర్మ, హర్ష వర్ధన్ పాల్గొన్నారు.

సబ్ జడ్జిగా సుబ్రహ్మణియన్

ప్రజాశక్తి - యానాం

యానాం సబ్ జడ్జి కె.రాజమోహన్ తమిళనాడులోని నాగర్కోయిల్ కోర్టుకు రెండో అదనపు జడ్జిగా బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో నూతన సబ్ జడ్జిగా ఆర్.సుబ్రహ్మణియన్‌ను నియమిస్తూ మద్రాస్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఇంతకు ముందు సైదాపేట తొమ్మిదో మెట్రోపాలిటన్ జడ్జిగా బాధ్యతలు నిర్వహించారు.

కాల్వలు, చెరువుల వద్ద హెచ్చరిక బోర్డులు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఏలేరు కాలువలు, చెరువుల వద్ద ప్రమాద హెచ్చరికలతో బోర్డులు ఏర్పాటు చేసినట్టు తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ చెరువులు, ఏలేరు కాలువలు ప్రమాదకరంగా ఉన్నందున రాబోయే వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. కాలువలలో, చెరువులలో దిగడం, ఈత కొట్టడం అత్యంత ప్రమాదకరమన్నారు. ఈత వచ్చిన వారు కూడా చెరువుల్లోకి, ఏలేరు కాలువల్లోకి దిగవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ బోర్డులను ప్రతి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేశామన్నారు. పెద్దాపురం శివారు పాత పెద్దాపురం ఏలేరు కాలువ వద్ద కూడా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశామన్నారు.

పారిశుధ్యాన్ని పరిరక్షించాలి

ప్రజాశక్తి-తుని

తుని పట్టణంలో పారిశుధ్యాన్ని పరిరక్షించి ప్రజలు రోగాలను బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పారిశుధ్య కార్మికులకు సచివాలయ సిబ్బందికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఆరో వార్డులో చైర్మన్ భవన సుందరి పర్యటించి పారిశుధ్యాన్ని పరిశీలించారు. కల్వర్టులో, డ్రైనేజీలో పెరిగిపోయిన వ్యర్థాలను తొలగించాలని, రోడ్లపై మురికి నీరు లేకుండా చూడాలని, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్త, పిచ్చి మొక్కలు తొలగించి నివాసం ఉంటున్న ప్రజలకు వ్యాధులు దోమలు సమస్య లేకుండా పూర్తిస్థాయిలో పారిశుధ్యాన్ని మెరుగు పరచాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రత్నాజీ, కౌన్సిలర్స్ సూరిశెట్టి సుభద్ర, వాసంశెట్టి శ్రీను స్థానిక నాయకులు రంగాల గోవింద్ పాలిక శ్రీను, సూరిశెట్టి కిషోర్, గొర్ల సాయిబాబా, తిరుమలనీడి గంగాధర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

బాలలకు కంటి, రక్త పరీక్షలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక యాసలపు సూర్యరావు భవనంలో పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం బాలలకు ఉచిత కంటి, రక్త గ్రూపు పరీక్షలు నిర్వహించారు. కిరణ్ కంటి ఆసుపత్రి బాల నేత్ర బంధు ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించారు. కిరణ్ కంటి ఆసుపత్రి ఇన్‌ఛార్జి ప్రసాద్ ఆధ్వర్యంలో బాల నేత్ర బంధు కో ఆర్డినేటర్ శివ గణేష్ నేతృత్వంలో 175 మంది బాలలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. నెక్కల భుజంగరావు, వీర్రాజు, సురేంద్ర ఆధ్వర్యంలో బాలలకు రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ కంటి ఆసుపత్రి ఇన్‌ఛార్జి ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్వరూప, సంధ్య, హైమావతి, అమృత, నమ్రత, రొంగల అరుణ్ కుమార్, మణికంఠ, మనోజ్, లలిత, లావణ్య, భాషా, హర్ష తదితరులు సేవలందించారు.

ఘనంగా శ్రీకాంత్ పుట్టిన రోజు

ప్రజాశక్తి - సామర్లకోట

టిడిపి పట్టణ కార్యదర్శి బడుగు శ్రీకాంత్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప హాజరై శ్రీకాంత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాంత్‌కు పూలమాలలు వేసి, కేకు కోయించి సత్కరించారు. అడబాల కుమారస్వామి, బలుసు వాసు, కంటే జగదీశ్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, వల్లూరి దొరబాబు, నిమ్మకాయల కిరణ్, రామలక్ష్మి, పాలకుర్తి శ్రీనుబాబు, గుమ్మళ్ళ రామకృష్ణ, కొర్లమండ వీరభద్రరావు, శ్రీవాణి, కాపవరపు కుమార్, గొల్లపల్లి సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

రికవరీ శాతం పెంచాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండల మహిళా సమాఖ్యలో తీసుకున్న రుణాలు రికవరీ శాతం పెంచాలని పెంచాలని గోదావరి మహాసమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు బొమ్మిడి వెంకటలక్ష్మి, పెసింగి ధనలక్ష్మి అన్నారు. గోదావరి మహా సమాఖ్య జనరల్ బాడీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడు మండలాలకు చెందిన ఆయా మహిళా సంఘాల ద్వారా జరుగుతున్న లావాదేవీలను వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కె.నరేష్, ఎలిసి తాడి మురళీకృష్ణ, సంఘం కోశాధికారి సులోచన తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎపిఎం సన్యాసిరావు, అంగనాడీ సూపర్వైజర్ మానసా దేవి అన్నారు. మండలంలోని చేబ్రోలులో శుక్రవారం కిశోరివికాసం వేసవి శిక్షణా తరగతులలో ఎపిఎం సన్యాసిరావు పాల్గొని ఆర్థిక అంశాల నిర్వహణ, పొదుపు అంశాలపై వివరించారు. అనంతరం అంగన్‌వాడీ సూపర్వైజర్ మానసా దేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాలల చట్టాలైన పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, బాల్యవివాహాలు నిర్మూలన, రుతుక్రమంలో పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య సిసిఎస్ రాజకుమారి, కె.వెంకటరమణ పాల్గొన్నారు.

1 నుంచి దుకాణాల వద్ద రేషన్ పంపిణీ

ప్రజాశక్తి- తాళ్లరేవు

జూన్ 1వ తేదీ నుండి నిత్యావసర వస్తువులను స్థానికంగా ఉన్న రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తామని మండల డీలర్ల అసోసియేషన్ నాయకులు అందే కాశీరాజు, పెంకే ఏడుకొండలు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం రేషన్ దుకాణాల్లో సరుకులు కొలిచే ఎలక్ట్రిక్ వేయింగ్ మిషన్ల నాణ్యతలను సంబంధిత అధికారులు పరిశీలించారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8గంటల వరకు రేషన్ బియ్యం అందజేస్తామన్నారు.

జాతీయ సమైక్యతా శిబిరానికి ఆదిత్య విద్యార్థి

ప్రజాశక్తి-కాకినాడ

శిబిరానికి ఎంపికైన విద్యార్థి ఆకుల సాయి

ఆదిత్య కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థి జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపికైనట్టు కళాశాలల డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు తెలిపారు. ఎన్‌ఎస్‌ఎస్ రీజినల్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో జూన్ 6 నుంచి 12 వరకు గుజరాత్, అహ్మదాబాద్‌లోని గుజరాత్ విద్యాపీఠ్‌లో 7 రోజుల పాటు జాతీయ సమైక్యతా శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ నుంచి 8 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. భాషా సాంస్కృతిక అంశాలలో ప్రతిభ కనపరిచిన ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన ఆకుల సాయి పవన్ ఈ శిబిరానికి ఎంపికయ్యాడు.

4న వెన్నుపోటు దినోత్సవం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఎన్నికల్లో సూపర్ సిక్స్ అంటూ అమలు కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తూ జూన్ నెల 4 న తలపెట్టిన ప్రజలు వెన్నుపోటు దినోత్సవం విజయవంతం చేయాలని వైసిపి ఇంచార్జ్ యువజన విభాగం నాయకులు పిల్లి సూర్య ప్రకాష్ పిలుపునిచ్చారు. వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఈ మేరకు పార్టీ ప్రజాప్రతినిధులతోనూ, నాయకులతోను సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ప్రజలను వంచించి, మోసగించి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. జూన్ 4న రామచంద్రపురం పట్టణం లోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా గల వైయస్ఆర్ విగ్రహం వద్ద వినతిపత్రం అందజేస్తామ న్నారు. అక్కడ నుంచి ర్యాలీగా ఆర్‌డిఒ కార్యాల యానికి వెళ్లి వినతిపత్రం అందజేస్తామని, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మండల పరిషత్ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. వైసిపి నాయకులు పెట్ట శ్రీనివాస్, వాసంశెట్టి శ్యామ్, గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్, ఎంపిపి అంబటి భవాని పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తకు పలువురి సంఘీభావం

ప్రజాశక్తి-రౌతులపూడి

మండలంలోని రామకృష్ణాపురంలో ఇటీవల తొలగించిన అంగన్వాడీ కార్యకర్త పద్మ శంఖవరం ఐసిడిఎస్ కార్యాలయం ముందు తనకు న్యాయం చేయాలని నిరాహార దీక్షకు దిగారు. ఆమెకు సిఐటియు నాయకుడు దువ్వా శేష బాబ్జి శుక్రవారం సంఘీభావం తెలిపారు. పద్మకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు రోజులుగా దీక్ష చేస్తున్న పద్మ అస్వస్థతకు గురికావడంతో ఆమెకు వైద్య సేవల నిమిత్తం హుటాహుటిన రౌతులపూడి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఉద్యోగ సంఘాల నాయకులు రాజేశ్వరి, సత్యవతి, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు ఆమెను పరామర్శించారు

కిశోర బాలికలకు అవగాహన

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చెముడులంక పంచాయతీ కార్యాలయంలో బాలల హక్కులు వాటి సంరక్షణ చట్టంపై ప్రత్యేక కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కిశోర బాలికలకు ప్రత్యేక అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బి.వరలక్ష్మి దేవి మాట్లాడుతూ కిశోర వికాసంలో భాగంగా విద్య హక్కు చట్టంపై శిక్షణ ఇచ్చారు. అలాగే కిశోర బాలికలకు పోక్సో చట్టంపై తప్పకుండా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ చట్టం ప్రకారం 18 ఏళ్ల లోపు బాలల మనుగడ, వారి సంరక్షణ, భాగస్వామ్యం, అభివృద్ధిని, సార్వత్రిక హక్కులను ఆకాంక్షిస్తూ వారు వివరించారు. ఈ కార్యక్రమంలో విఎఒలు వెంకటలక్ష్మి, విజయలక్ష్మి ఎఎన్ఎంలు బి.మంగాదేవి, యు.జ్యోత్స్నారాణి, అంగన్‌వాడీలు యు.సుశీల, కె.సూర్యకుమారి, జి.సత్యవతి, వి.రామలక్ష్మి, కె.జ్యోతి, ఆశాలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - రాజోలు

స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రాజోలు రోటరీ భవనంలో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు కాసు శ్రీనివాస్,క ార్యదర్శి కోదాటి సోమరాజు తెలిపారు. మెడ్ యునైటెడ్ ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో దార్ల పెదబాబు, నామన షన్ముఖ్ తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Ist Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 663/2024

Between:
Medapati Rama Reddy ...*Plaintiff*
AND
Jakka Veera Venkata Satyanarayana and Another ...*Defendants*

To:
D-1: Jakka Veera Venkata Satyanarayana, S/o. Venkata Rao, aged 53 years, D.No. 6-28, Peddada, Pedapudi Mandal, Kakinada District.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 16-6-2025వ సం॥ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
టి.వెంకటరెడ్డి, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9247790975

మహారాజశ్రీ తూ॥గో॥జిల్లా 9వ అ॥ జిల్లా జడ్జి, రాజమండ్రి కోర్టులో
I.A. 1408/24
O.S. 136/12

Between:
Vattikuti Satya Sairam Prasad, S/o. late Appa Rao, D.No. 2-109, Kadiyam (M) ...*Petitioner*
AND
To:
Koppula Rajasekhara Reddy, S/o. Seshi Reddy, D.No. 9-159, Kadiyam, Kadiyam Mandal. ...*1st Respondent*

పై నెంబరు పిటిషనులో 1వ రెస్పాండెంటు అయిన మీకు నోటీసు నిమిత్తం **19-6-2025కి వాయిదా అయి వున్నది.** అందు విషయమై మీకు ఏమయినా ఆక్షేపణలు వున్నచో వాయిదా రోజున **ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయి తెలియపర్చుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(By Order Court)
మద్దూరి శివ సుబ్బారావు
మద్దూరి శివరామ శశిభూషణ్
రాజమండ్రి అడ్వకేట్స్,
30-5-2025 రాజమహేంద్రవరం

NAME CHANGE

I, AMMATI JAGADEESH, S/o. Apparao, previously called AMMATI JAGADEESWARARAO, Resident of 2-60/1, Venkatapuram, N.Suravaram Post, Tuni Mandal, East Godava District, 533401, AP., I have changed my name from **AMMATI JAGADEESWARARAO** (Old Name) to **AMMATI JAGADEESH.** (New Name). Hence forth I will be called as **AMMATI JAGADEESH** S/o. Apparao, for all purposes.

దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, గుర్రంపాలెం గ్రామానికి చెందిన పోలం సూర్యకాంతం, W/o. నూకరాజు అను నాకు సర్వే నెంబర్ 323/2 లో 0.33 సెంట్లు భూమి కలదు. ఆ భూమికి సంబంధించిన దస్తావేజులను తీసుకుని గుర్రంపాలెం గ్రామం నుండి జగ్గంపేటకు ది. 27-05-2025వ తేదీన ఆటోలో వస్తుండగా పోవడం జరిగింది. ఆ **దస్తావేజు నెంబర్ 1435/2014.** ఎవరికైనా దొరికినచో ఈక్రింది అడ్రస్సుకు అందించగలరు.

పోలం సూర్యకాంతం
గుర్రంపాలెం, జగ్గంపేట మండలం
సెల్: 9704815482

లింక్ డాక్యుమెంట్ పోయినవి

కాకినాడ రూరల్ మండలం, తూరంగి గ్రామానికి చెందిన బొంగరాల పార్వతి ఆమె తల్లి రెడ్డి సత్యవతి కి చెందిన **దస్తావేజు నెంబర్ 4743/1982.** సర్వే నెంబర్ 121, 100 గజాల డాబా ఇల్లు గల ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ ది. 02-5-2025వ తేదీన రంగంపేట మండలం, వడిశలేరు నుండి కోటపాడు వెళ్తుండగా మార్గ మధ్యలో పడిపోయినవి. దొరికినవారు ఈక్రింద అడ్రస్‌కు సమాచారం ఇవ్వగలరు.

రెడ్డి సత్యవతి
సెల్: 9573809807

మహారాజశ్రీ ముమ్మిడివరం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. 5/2024, O.S. 85/2022

Between:
Vasamsetti Venkata Rao ...*DHr*
AND
Kollipara Krishna Kishore, S/o. Nagayya, Hindu, Business, age 43 years, D.No. 6-75, Mummidivaram, Mummidivaram (M), Dr. B.R.A.K.Dist., ...*JDr*

ఈ నెంబరు E.P. లో పై Dhr, JDr పై దావా చేసి డిక్రీ పొంది JDr కి చెందిన ఈ క్రింది షెడ్యూల్ దాఖల ఆస్తిని వేలమునకు తీసుకుని వచ్చుచున్నారు. సదరు వేలం **ది. 16-06-2025 సం॥రం తేదీన ఉదయం 10.30 గంటల** నుండి జరుగును. వేలంలో పాల్గొని పాట పాడుకోదలచినవారు వాయిదా తేదీన శ్రీ కోర్టు వారు ఎదుట హాజరై పాట పాడుకోవచ్చును. మిగతా వివరముల కొరకు పైన తెలిపిన శ్రీ కోర్టు వారి నజారత్ ఆఫీస్ నందు అడిగి తెలుసుకొనవలెను.

SCHEDULE

Dr. B.R.Ambedkar Konaseema District, erstwhile East Gogdavari District, Mummidivaram Sub Registry, Mummidivaram Mandal, Mummidivaram Village, Mummidivaram Gram Panchayat area,

Item No-1: In Mummidivaram Village house site in R.S. No. 312/1 and 312/2 Western side an extent of Ac. 0.01 cent out of Ac. 0.02 cents out of Western side ac. 0.39 out of Ac. 1.44 1/2 cents in bounded by:
EAST: Site of Bokka Jagannadham etc. - 20.3 ft. **SOUTH:** Site of Bokka Hema Kumari - 23 ft. **WEST:** 18 feet road - 17 ft. **NORTH:** Irrigation Bodi - 24 ft.

Item No-2: In Mummidivaram Village house site in R.S. No. 312/1 and 312/2 an extent of Ac. 0.04 cent out of western side Ac. 0.39 cents out of Ac. 1.44 1/2 cents is bounded by:
EAST: Land of Grandhi Veerraju - 48.6 ft. **SOUTH:** Site of Matsa Majji Gouwri - 37 ft. **WEST:** 18 feet road - 42.6 ft. **NORTH:** Site of Bokka Hemakumari - 39.6 ft.

The above Item No. 1 and 2 total an extent of Ac. 0.05 cents of site with all easementary rights, passage rights etc., therein in this, undivided 1/2 share of defendant i.e., Ac. 0.02 1/2 cents out of Ac. 0.05 cents.

DHr's Value : Rs. 4,00,000-00
Amin Value : Rs. 15,00,000-00

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
చింతపల్లి అజయ్‌కుమార్
ముమ్మిడివరం అడ్వకేట్, టి.టి.ఆర్.నగర్
27-5-2025 ముమ్మిడివరం

Notice to the J.Dr. Under Order 5 Rule 20 CPC
In the Court of the Principal Senior Civil Judge, Rajahmundry
E.P. No. 31/2024
O.S. No. 169/2009

Between:
Jupudy Madhu Babu, S/o. late Venkateswara Rao, Hindu, aged 60 years, Business and Resident of Jupudivari Street, Rajahmundry ...*DHr/ Defendant*
AND
Gelli Hema Seshu Prabhavathi, W/o. late Roopnadh, Hindu, aged 68 years, and resident of D.No. 76-1-9, Gandhipuram, Rajahmundry ...*JDr/ Plaintiff*

Notice to JDr:
Gelli Hema Seshu Prabhavathi, W/o. late Roopnadh, Resident of D.No. 7-1-9, Gandhipuram, Rajahmundry.

పై నంబర్ కేసులో కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు కోర్టు ద్వారా, పోస్టు ద్వారా పంపినప్పటికీ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, మీకు నోటీసు అమలుకు Substituted Service నిమిత్తం ఈ పేపర్ ద్వారా పబ్లికేషన్ ఆర్డర్ వేసినారు. కావున పై నంబర్ కేసులో మీరు **ది. 02-7-2025న పై కోర్టులో ఉదయం 10.30 ని॥లకు** హాజరు అయ్యి మీ అభ్యంతరాలను దాఖలు చేయని ఎడల మిమ్ములను పిలిచి Exparte చేయుదురు అని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

APPANA VENKATESWARA RAO
Advocate for the DHr
Rajahmundry, Cell: 9246651550

వేలం ప్రకటన
మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, రాజమహేంద్రవరం
E.P. 36/2024
O.S. 28/2023

Between:
రొక్కం నరసింహారావు ...*DHr*
మరియు
పైలా గోవిందరాజులు ...*JDr*

పై నెంబరు గల E.P. పిటిషన్‌లో డిక్రీ బాకీ సొమ్ము వసూలు నిమిత్తం ఈ దిగువ ఉదహరించిన JDr యొక్క E.P. పిటిషన్ షెడ్యూలు దాఖలా ఆస్తిని పైన తెలిపిన కోర్టు వారి సమక్షంలో **ది. 26-06-2025వ తేదీన ఉదయం గం॥ 10.30** ని॥ల లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసినవారు వచ్చి వేలం పాటలో పాల్గొని పాడుకోవచ్చును. పాట షరతులను కోర్టు నజారత్ గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వేలం కాబడు షెడ్యూలు ఆస్తి

A - SCHEDULE

East Godavari District, Kadiam Sub - Registry, Rajamahendravaram Rural Mandal, Bommuru Gram Panchayath, Bommuru Village, Nannaraju Nagar layout situated in R.S. No. 54 in a total extent of Ac. 8.24 cts. in the plots of the layout plan New D.No. 102-5-185 nearby No. 4 including the plot old D.No. 5-199 in extent of 480 sqys, plots approved by Bommuru Gram Panchayat, Stilt+G+2 Lakshmi Residency Residential Group house building bounded by:
EAST: Plot No. 5 site - 70 ft. **SOUTH:** 12 ft. wide road - 61.9 ft. **WEST:** Koppisetti Satish Chandra Plot No. 3 site - 70 ft. **NORTH:** 12 ft. wide road - 619 ft.
With all easementary rights, path ways, water sources, sheds, electricity service connection etc.,

B - SCHEDULE

The above said A Schedule total 480 sqys in the name of Lakshmi Residency compriges stilt+G+2 constricted group house building in such as group floor South East Corner 1000 sft (including stair case balconies, car parking and common areas) the following boundaries are Flat No. 103.
EAST: Open to Sky. **SOUTH:** Open to Sky. **WEST:** Stair case, main enterence, common corridor. **NORTH:** Common wall between this Flat and Flat No. 104
There are boundaries between 1000 sft of Flat No. 103.
With all easementary rights, path ways, water sources, sheds, electricity service connection etc.,
Value of the A and B Schedule Property Rs. 20,00,000/-

DHr విలువ : రూ. 20,00,000/-
అమీనా విలువ : రూ. 30,00,000/-
మార్కెట్ విలువ : రూ. 19,00,000/-
JDr విలువ : ఇవ్వలేదు

(శ్రీ కోర్టు వారి ఆర్డరు మేరకు)
K.VISHNU PRIYA
Advocate, D.No. 69-7-1/A
Bhaskar Nagar
Rajahmundry Rajahmundry
Dt:30-5-25 Cell: 93984 04352